

## దోమల కుట్ట కుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**దెందులూరు జులై 24 నవభూమి :** వర్షాకాలంలో సంభవించే జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జ్వరాలను అశ్రద్ధ చేయరాదని, వైద్యులు చే పరీక్షించుకోవాలని ఏలూరు కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నీలిమ సూచించారు స్థానిక ఏలూరు జే పీ కాలనీ లో " డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ" కార్యక్రమంలో భాగంగా ప్రజలకు డెంగ్యూ జ్వరాల పట్ల అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు ప్రజలకు అవగాహన కల్పిస్తూ డెంగ్యూ దోమ ఆడ ఈడిస్ దోమ మన గృహాలు గృహ బయట ఉండే మంచినీటి నిల్వల ప్రాంతాలైన తొట్టెలు,మూతలు లేని బావులు, డ్రమ్ములు రుబ్బిరోళ్ళు, పూలకుండీలు, ఫ్లవర్ వాసులు అలాగే వర్షాకాలంలో వర్షం నీరు ఎక్కడబడితే అక్కడ నిల్వ ఉంటుంది కాబట్టి వర్షం నిల్వ ప్రాంతాల్లో డెంగ్యూ దోమ ఆవాసాలు ఏర్పరచుకుంటాయి కాబట్టి ప్రజలు వారానికి ఒకసారి నీటినిల్వ ప్రాంతాలైనటువంటి తొట్టెలు కడుక్కుని మూతలు పెట్టుకోవాలని వర్షపు నీటి నిలువ ప్రాంతాల్లో వాడేసిన ఇంజన్ ఆయిల్ లేక మట్టితో పూడ్చుకోవాలని, ఫ్రిజ్ వెనక బాక్సులో స్పాంజ్ గాని క్లాత్ గాని ఉంచి వారానికోసారి, రెండు సార్లు పిండుకోవాలని డెంగ్యూ దోమ పగటిపూట కూడుతుంది కాబట్టి ఇల్లు ఊడ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తీవ్రమైన జ్వరము తీవ్రమైన కండరాల నొప్పులు, తీవ్రమైన కనుగుడ్లు నొప్పులు ఈ లక్షణాలు ఉంటే డెంగ్యూ జ్వరం కావచ్చని సమీప పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలని అక్కడ డెంగ్యూ పరిక్షలు ఉచితంగా నిర్వహిస్తారని సూచించారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు పూర్ణ, విమల , ఆశా కార్యకర్తలు గంగారత్నం, ధనశ్రీ, నాగమణి పట్టణ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు

## కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలి: కలెక్టర్



**అమలాపురం. జూలై 24.( నవభూమి ప్రతినిధి)** కోటిపల్లిబి నరసాపురం రైల్వే లైన్ జాయింట్ సర్వే ప్రక్రియ ను ఇటీవల కోర్టు వెలువరిం చిన తీర్పు కనుగుణంగా త్వరితగతిన పూర్తిచే యాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రెవెన్యూ రైల్వే అధికారులను ఆదే శించారు. గురువారం స్థానిక . కలెక్టర్ కార్యాలయం నందు రైల్వే రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి జాయింట్ సర్వే పురోగతి, భూసేకరణ ప్రక్రియలో అడ్డం కులు పరిష్కార స్థితిగతులు నష్టపరిహారాల చెల్లింపు ఇత్యాది అంశాలపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే పాత ,కొత్త ,అలైన్మెంట్ లు ప్రకారం సర్వే ప్రక్రియను త్రిక అతను పూర్తి చేయాలని పలుచోట్ల భూసేకరణలో ఉన్నఇబ్బం దులను అధిగమించి భూ సేకరణను పూర్తి చేయాల న్నారు. మార్కెట్ విలువల ప్రకారం భూ నష్టపరి హారా లు చెల్లింపు, అలైన్మెంట్లో బహు స్వల్పంగా ఉన్న నిర్మాణాలకు నష్టపరి హారాలు, చెట్లకు నష్టప రిహారాలను లెక్కించి అందించే ఏర్పాట్లు వేగవం తం చేయా లని. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీవోలు కే మాధవి పి శ్రీకర్, రైల్వే శాఖ గుంటూరు ఉప ముఖ్య ఇంజనీర్ శ్రీధర్, జూనియర్ ఇంజనీర్ పి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు నూకాలమ్మకు ఆషాడం సారే అందజేత



**దెందులూరు జులాయి 24 నవభూమి :** కొత్తపేటలో వైభవంగా శ్రీ నూకాలమ్మ అమ్మవారికి 108 రకాల సారి బహూకరణ ఏలూరు 43 వ డివిజన్ స్థానిక కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారికి ఆషాడ మాసం అమావాస్య సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ దావాలా రంగ సత్యనారాయణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ,ఆలయ కమిటీ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా భక్తులచే అమ్మవారికి సారి బహుకరణ జరిగింది.ఆలయప్రాగణమంతాఅమ్మవారి నామస్మరణతో మారు మ్రోగింది. సుమారు 250 మంది పైన మహిళల భక్తులతో 108 రకాలు అయిన స్వీట్స్,ఫ్రూట్స్,పిండి వంటలతో వండిన పదార్థాలతో,పులిహొర,చక్కరపొంగలి,పానకం,చలివిడి,వడపప్పు,కొబ్బరి బొండాలు,అరటి పళ్ళు గెలలతో,చీర,జాకెట్టు,గాజులు,పసుపు, కుంకుమలతో మంగళ వాయిద్యాలతో నగర పురవీధులలో అమ్మవారి నామస్మరణ తో ఆలయానికి విచ్చేసి పుట్టినింటి నుండి తెచ్చిన సారిని అమ్మవారికి బహుకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు.అమ్మవారికి ఆలయానికి వివిధ రకాల కాయగూరలతో పువ్వులతో చేసిన శాకంబరి అలంకరణ ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది.ఆలయానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ గారి సతీమణి బడేటి మీనా గారు ఆలయానికి విచ్చేసిన భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కొత్తపేటలో ప్రతి పండుగకు అందరూ ఐకమత్యంగా ఉంటూ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని ప్రతి సంవత్సరం అమావాస్య నాడు కాయగూరలతో చక్కగా అలంకరిస్తారని ఈ సందర్భంగా ధావాల రంగా సీనియర్ టిడిపి నాయకులు జంపా సున్నారాయణ వారి మిత్ర బృందాన్ని ప్రత్యేక అభినందించారు.బడేటి మీనా గారితో అర్చకులు మంత్రవాది శ్రీరామమూర్తి వారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలను నిర్వహించి.తీర్థ,ప్రసాదాలను అందజేశారు.శ్రీ నూకాలమ్మ అమ్మవారికి శాకాంబరి అలంకరణ,అమ్మవారికి సారి మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఎనలేని కృషి చేసిన సోషల్ వర్కర్ గొంతిన రామకృష్ణ వారిని కమిటీ సభ్యులు జంపా న ార ్య నా ర ా య ు ణ , దా వా ల రంగా,అర్చకులు శ్రీరామమూర్తి దుస్సాలువ,పూలదండలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దావాలా రంగ సత్యనారాయణ, జంపా సూర్యనారాయణ, ఉలింగుల సురేష్,కరణం రాజు (ఇసుక రాజు ), కొఠారి అప్పలకొండలరావు, కోలా సురేష్,నక్క నాగేశ్వరరావు,గొంతిన రామకృష్ణ,గొంతిన సర్వేశ్వరరావు మాందారపు నాగేశ్వరరావు,సంపంగి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## ఏపీసీసీ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నియామకం

### కృతజ్ఞతలు తెలిపిన రఫీ అహ్మద్



**ఒంగోలు, జూలై 24 (నవ భూమి)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్గా ప్రకాశం జిల్లా నేత ఎం.డి. రఫీ అహ్మద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకత్వానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రఫీ అహ్మద్ మాట్లాడుతూ, ఏపీసీసీ మైనారిటీ చైర్మన్ శాలి దాదా గాంధీ కి, ఏఐసీసీ మైనారిటీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్గరిహి కి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి, ఎంపీ రాహుల్ గాంధీ కి, రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కి, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా ఆశీస్సులతో ఈ బాధ్యతను నాకు అప్పగించడం గర్వకారణం," అని అన్నారు.మైనారిటీ హక్కుల పరిరక్షణ కోసం తన శక్తి మేరకు పనిచేస్తానని, కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కృషి చేస్తానని రఫీ అహ్మద్ అన్నారు. ముఖ్యంగా మైనారిటీ సమాజానికి ప్రాధాన్యత కల్పించే కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు అంకితభావంతో పనిచేస్తానన్నారు రఫీ అహ్మద్ అన్నారు.

## హరిహర వీరమల్లు చిత్రాన్ని విన్నకోట సురేష్‌తో కలసి వీక్షించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**బాపట్ల - నవభూమి :** హరిహర వీరమల్లు చిత్రాని జనసేన నాయకులు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్‌తో కలసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ వీక్షించారు.జనసేన అధినేత,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదల సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ అభిమానులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ చరిత్ర ఆధారంగా తెరకెక్కిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకులను అలరిస్తోందన్నారు.ఈ చిత్రం అద్భుతమైన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ నటనతో మరోసారి ప్రేక్షకుల హృదయాలు కొల్లగొట్టారని,ఇది కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని చెప్పారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఏఎంసీ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,కారుమూరి అంజనేష్,జనసేన పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ,పసుపులేటి మహేష్,విష్ణుమొలకల చంద్రమోహన్,పడమటి ధర్మారావు గౌడ్,నవబోతూ తేజ,ఈమని మణిదీప్,కొక్కిరాల రాజేంద్ర,నరేంద్ర, చైతన్య,కిషోర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా విశ్వకవి గుర్రం జాషువా 54వ వర్ధంతి

### బాపట్లలో సాహితీ భారతి ప్రముఖుల నివాళులు



**బాపట్ల, జూలై 24 (నవభూమి)** విశ్వకవి గుర్రం జాషువా 54వ వర్ధంతి సందర్భంగా బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో ఘనంగా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాజు జీవించు రాతి విగ్రహములందు %-% సుకవి జీవించు ప్రజల నాల్కలందు" అనే పాఠం గుర్రం జాషువా కవిత్వ ఔన్నత్యానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. జాషువా రచనలు తాత్వికత, సమకాలీన సామాజిక వాస్తవాలు కలగలిపిన జీవ శైలికి దర్పణమని కొనియాడారు.సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ, జాషువా రచించిన కాందిశీకుడు, గబ్బిలం, చిదానంద సుప్రభాతం, రుక్మిణి కళ్యాణం, క్రీస్తు చరిత్ర లాంటి రచనలు తెలుగు సాహిత్యంలో మైలురాళ్లుగా నిలిచాయని అన్నారు.కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ, ఫిరదౌసి కావ్యంలో ఒక కవి వేదనను జాషువా అద్భుతంగా ఆవిష్కరించారని తెలిపారు.సభలో పాల్గొన్న సభ్యుడు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ, గుర్రం జాషువా సమకాలీన సమాజానికి సాహిత్య రూపాన్ని ప్రసాదించిన మహెూన్నత కవి అని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ఎం. జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళిదాసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మడ అడవుల దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** మడ అడవుల దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. మడ అడవుల దినోత్సవం నిర్వహణపై మొక్కలు నాటే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు.సూర్యలంక తీర ప్రాంతం,నగర వనాన్ని ఆయన పరిశీలించారు.మడ అడవుల దినోత్సవానికి బాపట్ల సూర్యలంకకు ఏపీ ఉప ముఖ్యమంత్రి,పంచాయితీశాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు.మడ అడవులు వృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.అందులో భాగంగా మొక్కలు నాటుతామన్నారు. సూర్యలంకలోని అటవిశాఖకు చెందిన నగరవనం,సూర్యలంక తీర ప్రాంతంలోని అటవీ భూములను కలెక్టర్ పరిశీలించారు.మడ అడవులు పెరగడం ద్వారా ప్రకృతి విపత్తుల మంచి తీవ్రమైన నష్టం జరగకుండా అరికట్టగలమన్నారు.వాటి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మంత్రి పర్యటనను జయప్రదం చేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.ఆయన వెంట జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్ కుమార్,డిపిఓ ప్రభాకర్ డ్వామా పిడి విజయలక్ష్మి,బాపట్ల ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.



### పి -4 అంటూ చంద్రబాబు

# ప్రజలను మభ్యపెడుతున్నారు

- ◆ ఇది కూటమి ప్రభుత్వం కాదు దగా ప్రభుత్వం
- ◆ సూపర్ సిక్స్ హామీలతో చంద్రబాబు ప్రజలను మోసం చేశారు
- ◆ 13 నెలలు దాటిన రైతులకు అన్నదాత సుఖీభవ అందలేదు





**అనంతపురం, జూలై 24 నవభూమి బ్యూరో** అనంతపురంలోని 8వ డివిజన్ పరిధిలో 'బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారంటీ' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.కూటమి మేనిఫెస్టోను వివరిస్తూ ఏడాదిగా ప్రజలకు ఎంత మేరకు నష్టం జరిగిందో క్యూ ఆర్ కోడ్ సాయంతో వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి వైసీపీ నాయకులు ప్రజలకు వివరించారు.సూపర్ సిక్స్ హామీలతో తమను మోసం చేశారని అనంతతో మహిళలు వాపోయారు.ఆడబిడ్డ నిధి, ఫ్రీ బస్సు, 50 ఏళ్లకే పింఛన్, నిరుద్యోగ భృతి అంటూ మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటి వద్దకే రేషన్ పంపిణీ విధానాన్ని రద్దు చేయడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని వైసిపి నేతలతో తెలిపారు.వైఎస్ జగన్ పాలనలోనే తమకు సంక్షేమ పథకాలు అందేవని మహిళలు, వృద్ధులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూచంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన అందించామని కూటమి నేతలు చెబుతూ ప్రజల వద్దకు వెళ్తున్నారు. ఇదే సమయంలో మేం చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ 'బాబు ష్యూరిటీ%-%మోసం గ్యారంటీ' కార్యక్రమం చేపట్టాం. అనంతపురం జిల్లా అంతటా 'బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమం జరుగుతోంది. ఎవరిని అడిగినా తమకు పింఛన్ మాత్రమే అందుతోంది. మిగిలిన పథకాలు అందడం లేదని ప్రజలు చెబుతున్నారు.13 నెలలు దాటినా రైతులకు అన్నదాత సుఖీభవ అందలేదు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 అందిస్తామని చెప్పినా ఈ రోజుకీ ఒక్క రూపాయి అందించలేదు. 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ఇవ్వలేదు.వైఎస్ జగన్ హయాంలో ఇంటి వద్దకే రేషన్ అందేది. కానీ నేడు సుదూర ప్రాంతాలకు వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం మభ్యపెట్టడానికే సుపరిపాలన అంటున్నారు. కానీ వాళ్లకు ఎక్కడా ప్రజల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడం లేదు. వైఎస్ఆర్ చేయూత కింద గతంలో ఏటా రూ.18750 అందేదని, కానీ చంద్రబాబు వచ్చాక అందడం లేదని మహిళలు అంటున్నారు. ఇది కూటమి ప్రభుత్వం కాదు.. దగా ప్రభుత్వం..ఈ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడిచినా కేవలం డైవర్షన్ పాలిటిక్స్‌కు మాత్రమే పరిమితం అవుతున్నారు. పీ%-%4 అంటూ చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతున్నారు.అవినీతితో ఈ ప్రభుత్వం కూరుకుపోయింది. తల్లికి వందనం 85 లక్షల మందికి అర్హత ఉంటే 65 లక్షల మందికి ఇస్తామని చెప్పినా ఇంకా లక్షల మందికి అందలేదు. 8వ డివిజన్ పర్యటనలో తల్లికి వందనం అందలేదని ప్రజలు అంటున్నారు. ఈ ప్రభుత్వం ఏడాది తర్వాత ఈ పథకం అమలు చేసిందంటే అది వైసీపీ పోరాటం వల్లేనని తెలియజేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీ అమలు కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తాం. ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాల్సి వస్తుందని సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పడం అంటే హామీల అమలు విషయంలో ఆఖరి రాగం పాడేసినట్టే..!సంక్షేమ పథకాలు అమలు చేయలేని చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారు. అక్రమ కేసులు, అరెస్టులు చేస్తున్నారు. ఇలాంటి వాటికి భయపడం. ప్రజల పక్షాన పోరాడుతాం.

# చంద్రబాబు పచ్చి అబద్దాలకోరు

- ◆ ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ఏ హామీని పూర్తిగా నెరవేర్చడు ◆ మంత్రి అచ్చం నాయుడు పథకాలు అమలు చేయాలంటే ఆంధ్ర రాష్టాన్ని అమ్మాలంటారు
- ◆ ప్రజలకు అన్నదాత సుఖీభవ , నిరుద్యోగ భృతి అందలేదు ◆ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏమి ప్రశ్నిస్తున్నారు








**అనంతపురం, జూలై 24 నవ భూమి బ్యూరో** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలంలోని విట్టాపల్లి, పి నరసాపురం, మారుతి నగర్, మోద పంచాయితీలలో ని గ్రామాలలో మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షురాలు కె వి ఉషా శ్రీ చరణ్ ఆధ్వర్యంలో పరిగి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి 'బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారంటీ' క్యూ ఆర్ కోడ్ డాక్యుమెంట్ ను విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి వివరించి వారికి చేర్చేలా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు.కూటమి మేనిఫెస్టోను వివరిస్తూ ఏడాదిగా ప్రజలకు ఎంత మేరకు నష్టం జరిగిందో క్యూ ఆర్ కోడ్ సాయంతో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఎన్నో మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. మంత్రి అచ్చం నాయుడు ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అమ్మాలని అంటున్నారని మరి కూటమి నేతలు ఎన్నికల ముందు హామీలు ఇచ్చేటప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అమ్మాలని గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. గతంలో కూడా టిడిపి నేత అచ్చం నాయుడు తెలుగుదేశం పార్టీ లేదు ఏంది లేదు అని మాట్లాడడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజలను మోసం చేయడమే వారి లక్ష్యమన్నారు. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు 30 వేల మంది మహిళలు మిస్సింగ్ అయ్యారని అన్నారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయం గురించి ఎందుకు మాట్లాడడం లేదని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ప్రశ్నించారు. బిజెపి మహిళా నేత పురందేశ్వరి కూడా ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇవ్వడం జరిగిందని బిజెపి పార్టీ అగ్ర నేతలతో మాట్లాడి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని చెప్పి ఇప్పుడు ఆమె కనిపించడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి 13 నెలలు పూర్తి అయితుందని సూపర్ సిక్స్ హామీలతోపాటు 143 హామీలు ఇచ్చారని ఏ ఒక్క హామీని ఆయన నెరవేర్చలేదన్నారు.చంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలన అందించామని కూటమి నేతలు చెబుతూ ప్రజల వద్దకు వెళ్తున్నారు. ఇదే సమయంలో మేం చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ 'బాబు ష్యూరిటీ%-%మోసం గ్యారంటీ' కార్యక్రమం చేపట్టాం. ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 అందిస్తామని చెప్పినా ఈ రోజుకీ ఒక్క రూపాయి అందించలేదు. 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ఇవ్వలేదు.వైఎస్ జగన్ హయాంలో ఇంటి వద్దకే రేషన్ అందేది. కానీ నేడు సుదూర ప్రాంతాలకు వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం మభ్యపెట్టడానికే సుపరిపాలన అంటున్నారు. కానీ వాళ్లకు ఎక్కడా ప్రజల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడం లేదు. వైఎస్ఆర్ చేయూత కింద గతంలో ఏటా రూ.18750 అందేదని, కానీ చంద్రబాబు వచ్చాక అందడం లేదని మహిళలు అంటున్నారు. ఇది కూటమి ప్రభుత్వం కాదు.. దగా ప్రభుత్వం..ఈ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడిచినా కేవలం డైవర్షన్ పాలిటిక్స్‌కు మాత్రమే పరిమితం అవుతున్నారు. పీ%-%4 అంటూ చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతున్నారు.అవినీతితో ఈ ప్రభుత్వం కూరుకుపోయింది. తల్లికి వందనం 85 లక్షల మందికి అర్హత ఉంటే 65 లక్షల మందికి ఇస్తామని చెప్పినా ఇంకా లక్షల మందికి అందలేదు. ఈ ప్రభుత్వం ఏడాది తర్వాత ఈ పథకం అమలు చేసిందంటే అది వైసీపీ పోరాటం వల్లేనని తెలియజేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీ అమలు కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తాం. ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాల్సి వస్తుందని సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పడం అంటే హామీల అమలు విషయంలో ఆఖరి రాగం పాడేసినట్టే..!సంక్షేమ పథకాలు అమలు చేయలేని చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారు. అక్రమ కేసులు, అరెస్టులు చేస్తున్నారు. ఇలాంటి వాటికి భయపడం. ప్రజల పక్షాన పోరాడుతాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని మాత్రమే అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగిందని మరి వెనుకబడిన రాయలసీమ ప్రాంతం, శ్రీకాకుళం ప్రాంతం ఎందుకు అభివృద్ధి చేయడం లేదో అర్థం కావడం లేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బహుళ పంట సాగు పద్ధతితో రైతుల ఆదాయం పెరుగుతుంది

దెందులూరు జూలై,24 నవభూమి :రైతులు బహుళ పంట సాగు పద్ధతిని అవలంబించడం వలన ఆదాయం పెరుగుతుందని, తద్వారా రాష్ట్ర జివిఎ కూడా పెరిగే అవకాశం ఉందని ఉద్యానశాఖ డైరెక్టర్ డా.కె. శ్రీనివాసులు తెలిపారు. గురువారం పెదవేగి మండలం, లక్ష్మీపురం, కామవరపుకోట మండలం, తడికలపూడి, రత్నగిరి నగర్, కల్లచెరువు గ్రామాలలో కొబ్బరి , పామ్ఆయిల్ పంట లో మల్టీపుల్ క్రాపింగ్ (బహుళ పంట సాగు ) చేస్తున్న రైతుల తోటలను, కలెక్షన్ సెంటర్, సోలార్ కోల్డ్ రూమ్, సోలార్ డ్రైయర్ యూనిట్స్ ను ఆయన సందర్శించారు. కొబ్బరి , పామ్ఆయిల్ లో రైతులు బహుళ పంట విధానాన్ని పాటిస్తే మంచి లాభలు పొందవచ్చున్నారు. పెదవేగి మండల%శీ% లక్ష్మీపురం గ్రామం %-% కె.హరికృష్ణ కొబ్బరిలో బహుళ పంట సాగు, తడికలపూడి, కామవరపుకోట మండలం -వై. రామారావు, -పామ్ ఆయిల్ ఒకోకో, సేంద్రియ సాగు, రత్నగిరి నగర్, కామవరపుకోట మండలం %-%జిఎన్ వివిఎస్ ప్రసాద్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పామ్ అయిల్ లో బహుళ పంట సాగు, వర్షపు నీటిని ఆదా చేసి సద్వినియోగ పరచుకునే విధానాలు కల్లచెరువు గ్రామం, కామవరపు కోట మండలం - రామిరెడ్డి వెంకట నాగేశ్వర రెడ్డి -సోలార్ డ్రైయర్ కామవరపుకోట మండల రైతు ఉత్పత్తిదారుల సంఘం వారి కొబ్బరి, కోకో కలెక్షన్ సెంటర్, వెళ్ళంకి శ్రీనివాసరావు గారు -సోలార్ కోల్డ్ రూమ్, డ్రాగన్ ఫ్రూట్ సాగు, కొబ్బరి లో బహుళ పంట సాగు క్షేత్రాలను ఆయన సందర్శించారు. వీరివెంట జిల్లా ఉధ్యాన శాఖ అధికారి ఎస్. రామ్మోహన్, తదితరులు ఉన్నారు.



# మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న విధానం పరిశీలించిన తాండ్ర



బాపట్ల - నవభూమి : మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న విధానాని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు పరిశీలించారు. మండలంలోని నల్లమోతువారిపాలెం గ్రామం వెన్నెలగంటి నగర్ ఎస్టీ కాలనిలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహారపదార్థాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్త పరిచారు.విద్యార్థులతోను ఉపాధ్యాయుల తోను మధ్యాహ్న భోజనం పథకం క్రింద అందిస్తున్న ఆహార పదార్థాల విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇదేవిధంగా పిల్లలకు రుచికరంగా ను పౌష్టిక ఆహారాన్ని అందించాలని,మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు.విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల విషయం లోనూ మధ్యాహ్న భోజన పథకంను పాఠశాలలో పటిష్టంగా అమలు జరిపే విధంగా పర్యవేక్షిస్తున్న ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ను,స్కూల్ సిబ్బందిని అభినందించారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పాటించని ఏపీ మోడల్ స్కూల్

## మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం



కోసిగి.జులై25 (నవభూమి,) మండల కేంద్రమైన కోసిగిలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులకు గురువారం రోజు పాటించాల్సిన మెనూ కాకుండా సాంబారు అన్నం పెట్టి ప్రిన్సిపల్ విద్యార్థుల పొట్ట కొడుతున్నారని అన్నారు. అలాగే మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థులు త్రాగడానికి నీళ్లు కూడా లేవని ఉపాధ్యాయులు మాత్రం మినరల్ వాటర్ ప్రిన్సిపాల్ రూమ్ లో పెట్టుకుని తాగుతున్నారు విద్యార్థులు మాత్రం శుభ్రం చేయని గుమ్మిలో బోరు నీరు వదిలి తాగిస్తున్నారన్నారు, అలాగే విద్యార్థులకు ఇవ్వాల్సిన రాగిజావ కూడా ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు విచారణ చేసి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఈ ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి మల్లికార్జున, మండల ఉపాధ్యక్షుడు సంతోష్ మండల నాయకులు గురు స్వామి రవి, ఉసేని, తదితరులు పాల్గొన్నారు

# చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన ఉచిత దుస్తుల పంపిణీ

కాశినాయన జులై 24 (నవభూమి) పోరుమామిళ్ల మండలంలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు ఎల్. ప్రసాద్ రెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి ఇరువురు కాశినాయన మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలైన వంకమర్రి , ఇటుగుళ్ళ పాడు , కోడిగుడ్లపాడు , నరసాపురం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థి విద్యార్థునులకు ఆరువందల ఎనభై ఒక మందికి నూతన దుస్తులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ దుస్తుల పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు , విద్యార్థులు , హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.





## గోదావరిలో ఓ మాదిరి వరద వస్తే

# చాలా రహదారులు మునిగిపోతున్న పరిస్థితులు

అమలాపురం. జూలై24.(నవభూమి ప్రతినిధి) అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోదావరిలో ఓ మాదిరి వరద వస్తే చాలు రహదారులు మునిగిపోతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి పి. గన్నవరం నియోజకవర్గంలో లంక గ్రామాలు ముంపు బారిన పడకపోయినా అక్కడికి చేరుకునే ప్రధాన ఆర్ అండ్ బి రహదారులు మాత్రం జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో రాకపోకలు సంభవించిపోతున్నాయి వరద ల సమయం లో ప్రజలు నానా అవస్టలు పడుతున్నారు వరద నీటి ప్రామాణికాలను పరిగణలోకి తీసుకోకుండా, కాజ్ వేలు నిర్మించడంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయి కొన్ని లంక గ్రామాలకు చేరుకునే ప్రధాన రహదారులు పల్లంగా ఉండటంతో అవి తరచూ ముంపునకు గురవుతున్నాయి ఈ పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు గోదావరికి ధవలేశ్వరం బ్యారేజీ వద్ద 11.75 అడుగులకు వరద నీరు చేరుకున్నప్పుడు పది లక్షల కూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి వదిలిపెట్టి మొదటి ప్రమాద హేచ్చరిక జారీచేస్తారు 13.75 అడుగులకు చేరితే 13 లక్షల కూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి వదిలి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు 17.75 అడుగులకు చేరినప్పుడు 17 లక్షల కూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలిపెట్టి మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు కొన్ని ప్రాంతాలలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయకుండానే రహదారులు ముంపులోకి జారుకుంటున్నాయి ఇక రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తే మొత్తం కాజ్ వేలు ముంపు బారిన పడుతున్నాయి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహరదారులది అదే పరిస్థితి ప్రధాన కాజ్ వేలు ఇవి.. మామిడికుదురు మండలంలో అప్పనపల్లి వద్ద పాటు రేవులో ప్రధాన ఆర్ అండ్ బి రహదారిలో ఉన్న కాజ్ వే నిధులు మంజూరైన ఆధునికరణకు నోచుకోలేదు ఇక్కడ కాజ్ వే ఎత్తుగా నిర్మించాలని గత ప్రభుత్వ హయ్యాం లో నిధులు మంజూరైనాయి ఈ కాజ్ వే వరదల సమయములో మునిగిపోతుండటం తో పెదపట్నంలంక, అప్పనపల్లి, బి దొడ్డవరం గ్రామాల ప్రజలు పడవలు, టాక్టర్లను ఆశ్రయించి రాకపోకలు సాగిస్తుంటారు ఇలా రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదవశాత్తు గల్లంతయి చనిపోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయి పాశర్లపూడి శ్రీ రామ్ పేట నుంచి గోడు తిప్ప రేవు రహ దారి మునిగిపోతుంది అలాగే పెదపట్నం ప్రధాన ఆర్ అండ్ బి రహదారి వరద నీట మునుగుతుంది ఇక్కడ కాజ్ వే ఎత్తు చేసి 2027పుష్కరాలు నాటికీ నిర్మాణం పూర్తి చేయాలని లంక గ్రామాల ప్రజలు విన్నవిస్తున్నారు. పి గన్నవరం మండలం చాకలి పాలెం సమీపంలోని కాజ్ వే మునిగిపోయి అవతల ఉన్న పశ్చిమగోదావరి జిల్లా కనకాయ లంక గ్రామ ప్రజలు అవస్థలు



పడుతుంటారు కె ఏనుగు పల్లి ప్రధాన రహదారి కూడా మునిగిపోతుంది ఇక్కడ కాజ్ వే లు నిర్మించాల్సిన అవసరం ఉంది శివాయి లంక,పెదకందాల పాలెం గ్రామాల ప్రజలు రాకపోకలకు చేసేందుకు నిర్మించిన రోడ్డు మునిగిపోతుంది ఇక్కడ ప్రజలు సుమారు కిలోమీటర్ మేర వరద నీటిలో పడవలు, కాలినడకన రాకపోకలు సాగించాల్సి ఉంది జి పెదపూడి ఏటుగట్టు దిగువన కాజ్ వేలు వరదలకు మునిగిపోతుంటాయి ఈ కారణంగా ఆ బూరుగులంక, పెదపూడి లంక,అరిగెల వారి పేట, ఊడుమూడి లంక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు ఇక్కడ వంతెన నిర్మాణం చేపట్టిన సకాలంలో పూర్తి కాలేదు అయినవిల్లి మండలం వెదురు బిడిం వద్ద కాజువే పల్లంగా ఉంటుంది దీనిని రండు దశాబ్దాల క్రితం నిర్మించారు ఇది సాధారణ వరదకే మునిగిపోతుంది దీనికి అవతల ఉన్న అద్దంకి వారి లంక వీరవల్లి పాలెం, అయినవిల్లిలంక గ్రామాల ప్రజలు బయట ప్రాంతాలకు రాకపోకలు సాగిం చడానికి సమస్యలు ఎదుర్కొంటున్నారు. కాజ్వేల ఛానల్ల లు కొత్తవి నిర్మించడం పల్లముగా ఉన్న మార్గాల వద్ద కూడా అలాంటివి నిర్మించాలి వాటి నిర్మాణాన్ని కనీసం రెండు ప్రామాణిక చర్యలను ప్రామాణికంగా తీసుకుంటే పలు లంక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది ప్రధానంగా ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖల పరిధిలో ఇవి ఉంటాయి కాబట్టి ఆయా శాఖల అధికారులు జ లవనరుల శాఖ అధికారులు తో సమావేశమై చర్చించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# కోసిగి ఎమ్మిగనూరు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి



కోసిగి.జులై 24 (నవభూమి) ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు కమిటీ నుండి కమ్మలదిన్నె వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని యూటీఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దావీదు,జిల్లా కార్యదర్శులు గుమ్మల బాబు,కౌలన్న , రాష్ట్ర కౌన్సిలర్ యల్లప్ప లు డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మిగనూరు ఆర్ అండ్ బి కార్యాలయం నందు డి ఈ నాగరాజు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకడబూరు, మంత్రాలయం,కోసిగి,కౌతాళం మండలాల్లో పనిచేసే చాలా మంది ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ఈ రోడ్డలో స్కూటర్ పైన బస్సు,ఆటోలలో ప్రయాణిస్తూ ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.రోడ్డు పూర్తిగా గుంతల మయమై,అధ్వాన్నంగా ఉండడం వలన ద్విచక్ర వాహనాలపై వెళ్లే ఉపాధ్యాయులు అదుపుతప్పి కింద పడి,ప్రమాదాలకు గురి అవుతున్నారని తెలిపారు.అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులు రోడ్డుపై ప్రయాణించడం వలన తీవ్రమైన వెన్ను నొప్పితో బాధపడుతున్నారన్నారు.కేవలం 12 కిలోమీటర్ల ప్రయాణానికి 45 నిమిషాల సమయం పడుతుందని,గర్భిణీ స్త్రీలు అలాగే సాధారణ ప్రజానికం,విద్యార్థులు ఈ రోడ్డుపై రోజు ప్రయాణించడానికి తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారన్నారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనానికి వెళ్లాలంటే తప్పనిసరిగా ఈ రోడ్డు ద్వారానే వెళ్లాలని ముఖ్యంగా శ్రావణమాసం నందు జిల్లా నలుమూలల నుండి సుమారు 5 లక్షల మంది ఈ రోడ్డు పై ప్రయాణం చేస్తారని కావున ఇంతటి ప్రాధాన్యత, అవసరత ఉన్న ఈ రోడ్డు నిర్మాణపనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ అండ్ బి డీఈ కు అందజేశారు. వెంటనే కూటమి ప్రభుత్వం జిల్లా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఉపాధ్యాయ నాయకులు మద్రి రాజు,లక్ష్మన్న,శివకుమార్,చంద్రపాల్, సుధాకర్,శాంతన్న,మల్లారి నాగరాజు, శాంతిరాజు,శంకరయ్య, రమేష్,నరసింహ,వెంకటేష్, ఫయాజ్,పఠాన్,రవికుమార్ లు పాల్గొన్నారు.

## ఆడపిల్లల భద్రతపై

# తల్లిదండ్రులే ముఖ్య పాత్ర పోషించాలి

- ◆ పిల్లల పెంపకంలో ఆడ ,మగ అనే తేడా ఉండకూడదు
- ◆ మహిళల భద్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కఠినంగా ఉన్నారు
- ◆ ప్రతి ఒక్కరూ చెడుకు ఎంతో దూరంగా ఉండాలి
- ◆ మహిళల సంక్షేమం భద్రత అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి










అనంతపురం జూలై 24 నవభూమి ఆడపిల్లలు భద్రత విషయంలో తల్లిదండ్రులే ముఖ్యపాత్ర పోషించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. మహిళల సంక్షేమం ,భద్రత పై సత్యసాయి జిల్లా మహిళ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి సాయి ఆరామం లో మహిళలకు ,బాలికలకు నిర్వహించిన జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ రాయపాటి శైలజ , స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జిల్లా ఎస్పీ రత్నా, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పిల్లల పెంపకంలో మగ , ఆడ అనే తేడా వారిలో రాకుండా ఇద్దరు ఒక్కటే సమానం అనే భావన పిల్లల్లో కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. బాలికలపై మీరు ఆడ వారు అని పురుషుల కంటే తక్కువగా ఉండాలని అనే విషయాలను పదేపదే ప్రస్తావిస్తూ వారి స్థాయిని తగ్గించే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు అందుకు ఉదాహరణగా రాజకీయ రంగంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్పీకర్ మీరా కుమారి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము , అంతరిక్ష యానంలో కల్పనా చావ్లా సునీత విలియమ్స్, క్రీడారంగంలో స్మృతి మందాన, మిథాలీ , దీప్తి, వంటి వారు పురుషుల కంటే ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. మన పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని ఎంతో క్రమశిక్షణతో మెలిగే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా మన పిల్లలు చెడుకు అలవాటు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. అంతేకాకుండా మహిళల భద్రతల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీస్ శాఖకు సూచించినట్లు తెలిపారు. మహిళల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళల హక్కులు భద్రత కోసం ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా పోలీస్ , ఐసిడిఎస్, ఇతర శాఖల సమన్వయంతో మహిళలపై నేరాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా తీసుకొచ్చిన శక్తి యాప్ మరియు పోలీస్ డయల్ నెంబర్ 112 , 1972 వంటి ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి మహిళలు రక్షణ పొందవచ్చని సూచించారు. గంజాయి మత్తు మద్యం వంటి వాటినీ పూర్తిగా నిర్మూలించడంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ విషయంపై పోలీస్ శాఖకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చారని ఈ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు బాగా తగ్గాయని గుర్తు చేశారు. గంజాయిలేని ఆంధ్ర ప్రదేశ్ కా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాల పైన అఘాయిత్యాల పైన ప్రభుత్వం కఠినంగా ఉందని ఎందుకు మహిళల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి విషయాల్లో మహిళలు ,బాలికలు కూడా అత్యంత కఠినంగా వ్యవహరించాలని, అందుకు కూటమి ప్రభుత్వం, రాష్ట్ర పోలీసుల సహకారం ప్రజలకు ఉంటుందని సూచించారు.రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కామెంట్స్:జీవితంలో మహిళలు ఆనందంగా ఉండాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ సూచించారు. చెడు వ్యసనాల బారిన పడి ఎంతో మంది మహిళలు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సాధించి వాటిని నిర్మూలించాలని ఉద్దేశంతో క్షేత్రస్థాయి నుంచి మహిళలకు ,బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సెల్ ఫోన్ వాడకం వల్ల మహిళలు బాలికలు చిన్నారులపై అనేక ఆకృత్యాలు చోటు చేసుకుంటున్నాయని వీటిని క్షేత్రస్థాయిలో కొంత అరికట్టగలిగితే మంచి ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ వాడకం వల్ల మంచి ప్రయోజనాలు ఉన్నప్పటికీ జీవితానికి నష్టం ఎక్కువ జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా బాగా కష్టపడి చదివి సొంత కాళ్లపై నిలబడే స్థాయికి ఎదగాలని విద్యార్థులను కోరారు. సమాజంలో మహిళలపై వేధింపులు ఎక్కువయ్యాయని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం అనేక భద్రత ఏర్పాట్లను చేస్తుందన్నారు. మహిళల విషయంలో చెడుగా ప్రవర్తించే వారిని అత్యంత కఠినంగా శిక్షించేలా పోలీస్ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తోందని గుర్తు చేశారు. మహిళలపై నేరాలు, గృహింస, పిల్లలపై ఆకృత్యాలు జరుగుతున్న నేపథ్యంలో వీటిని పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వం మహిళల రక్షణ విషయంలో పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఎందుకు మహిళల్లో తో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియం చేసుకోవాలని మహిళలకు సూచించారు.జిల్లా ఎస్పీ రత్నా కామెంట్స్ మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం సూచన మేరకు పోలీస్ శాఖ అనేక చర్యలు తీసుకుంటుందని ఎస్పీ రత్న వెల్లడించారు. శక్తి యాప్ ద్వారా మహిళలకు బాలికలకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఇప్పటికే 11 వేల మంది మహిళలు శక్తి ఆప్ ను డౌన్ లోడ్ చేసుకున్నారని గుర్తు చేశారు. గంజాయి లేని ఏపీగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు పోలీస్ శాఖ కఠినమైన నిర్ణయాలను తీసుకొని నేరగాళ్ళపై ఉక్కు పాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ ,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి ,దిశ డి.ఎస్.పి ఆదినారాయణ ఎస్ బి సి ఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఐసిడిఎస్ మరియు మహిళలు బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలి

**బాపట్ల - నవభూమి :** బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్ ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో పేర్కొన్నారు.గురువారం సాయంకాలం చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ విజయవాడ నుండి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,సానుకూల ప్రజా దృక్పథం, ఆర్. టి. జి. ఎస్ లెన్స్‌పై సూచనలు,సిటీ గ్యాస్ పంపిణీ లో సమస్యల పై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ పాజిటివ్ పర్సెప్షన్ లో భాగంగా మైనింగ్ శాఖ కు సంబంధించి ఇసుక సరఫరా ధరలో మీ సంతృప్తి అనే అంశంపై వచ్చిన ప్రతికూలతపై వర్షాకాలం కారణంగా కృష్ణానది జలాల నుండి 65వేల మెట్రిక్ టన్నుల ఇసుకను వేమూరి నియోజకవర్గంలోని రిచ్ లో నిల్వ చేయటం వలన అక్కడి నుండి అద్దంకి, చీరాలకు సరఫరా చేయుటలో ధర ఎక్కువ అవుతుందని కలెక్టర్ చీఫ్ సెక్రటరీకి తెలిపారు. అద్దంకి, చీరాల ప్రాంతంలో ఇసుక కొరకు గోడౌన్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి గంగాధర్ గౌడ్, సిపిఓ షోలెమ్ రాజు, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వైసిపి నాయకులు అసభ్యకరంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం




**అనంతపురం జూలై 24 నవభూమి** నిన్నటి రోజున వైసీపీ యువజన నాయకులు సాకే చంద్ర తెలుగుదేశం పార్టీ మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుని హెూం మంత్రి అనితని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ , తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడటం జరిగింది. వైసీపీ నాయకులు కూటమి ఎమ్మెల్యేలపై చేస్తున్న ఆరోపణలు అఘోరపరిచే మాటలను ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు. ఒక్కసారి మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలి గత వైసిపి పాలనలో సైకో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం దళితులపైనే టార్గెట్ చేసి దాడులు చేస్తూ హత్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసిన పాలన వైసీపీ ప్రభుత్వాన్ని ది అని తెలుసుకోవాలి. ఈరోజు ఎమ్మెస్ రాజురిని దళిత ద్రోహి అంటూ వైసీపీ నాయకులు మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉంది. నాడు దళితుల పైన జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ దళితులకు అండగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తూ గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు, న్యాయపోరాటలు చేస్తూ దళితులలో చైతన్యం తీసుకురావడం జరిగింది.మరి నాడు వైసిపి సైకో ప్రభుత్వం దాదాపు 50 కేసులకు పైగా ఎమ్మెస్ రాజు పైన ఇప్పటి హెూమ్ మినిస్టర్ అనిత పైన కూడా కేసులు అక్రమంగా బనయించడం జరిగింది. అంతేకాకుండా ఈరోజు వైసీపీ యువజన అధ్యక్షుడు సాకే చంద్ర మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉంది. నగరంలో గత వైసిపి పాలనలో ప్రభుత్వ ఎక్సేంజ్ సంబంధించిన మహిళ ఉద్యోగి పై స్టేషన్లోనే దాడులు చేసి దౌర్జన్యాలకు దిగినట్టు వ్యక్తి నువ్వు ఈరోజు మాట్లాడుతున్నావ్. ముఖ్యంగా నువ్వు గమనించాలి గత వైసిపి 151 మంది ఎమ్మెల్యేలు లిస్టులో దాదాపుగా 50 మంది ఎంఎల్ఏ లు 500 సంఖ్యతో గెలిచిన వాళ్లే అని గమనించాలి.ఈరోజు దళితుల పక్షాన నిలబడి దళితులకు న్యాయం చేస్తున్న ఏదైనా ప్రభుత్వం ఉందంటే అది కేవలం కూటమి ప్రభుత్వమే అని రాష్ట్ర ప్రజలందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చౌకబారు మాటలు మానుకొని సమస్యలపై పరిష్కారం కోసం సా ప్రభుత్వానికి సహకరించి పని చేయాలని హెచ్చరిస్తూ ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు ధనుంజయ నాయుడు, టిడిపి ప్లాస్టర్ ఇంచార్జ్ పొన్నూరప్ప, ఎస్ టి సెల్ నాయకులు జయరాం నాయక్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు నాగార్జున, హరి, అశోక్, శివ ,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రాధాన్యం



**రాజానగరం, నవభూమి :** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతని స్తోం దని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాజమహేంద్రవరం రూ రల్ కాతేరు సమీపంలోని చాగల్నాడు ఎత్తి పోతల ప?థకం నుంచి మంత్రి రవికు మార్‌తో కలిసి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి బుధవారం సాగునీటిని విడు దల చేశా రు. తొలుత గోదావరి నదీమ తల్లికి పసుపు, కుంకుమ, పూలు సమర్పించి హారతులిచ్చారు. అనంతరం స్విచ్చాన్ చేసి నీటిని విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా రాజానగరం, అన పర్తి నియోజకవర్గాల్లోని రంగంపేట, కోరు కొండ, రాజానగరం మండలాల పరిధిలో 6,250 ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. చాగల్నాడు మొదటి దశ నుంచి లీడింగ్ ఛానల్ ద్వారా కోలమూరులోని రెండో దశకు అక్కడి నుంచి మరో లీడింగ్ చానల్ ద్వారా పాలచర్లలోని మూడో దశకు చేరుకుని అక్కడి నుంచి కాలువ ద్వారా పంట పొలాలకు చేరు కుంటుందన్నారు. చాగల్నాడు ఎత్తిపోతల ప?థ కం మొదటి దశలో ప్రస్తుతానికి ఒక పంపు మాత్రమే పనిచేస్తోందని, మిగిలిన వాటికి మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేసి అందు బాటులోకి తెచ్చే దిశగా చర్యలు చేపడ తామ న్నారు.రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ మాట్లాడుతూ చాగల్నాడు ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు సాగునీరందించాల న్నదే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బీవీఆర్.చౌదరి, జలవనరులశాఖ ఈఈ కె.వెంకటేశ్వరరావు, డీఈ పి.పురుషోత్తం దొర, ఏఈ పి.సత్యనారాయణ, కాలువ చైర్మన్ అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఏం బాబూ..అంతా ఓకేనా!

**తాళ్లపూడి, నవభూమి :** దత్తత తీసుకోవడం అంటే డబ్బులిచ్చి వదిలేయడం కాదు.. వారి యోగక్షేమాలు తెలు సుకోవడం..అవసరమైన సాయం చేయడం..ఇదీ జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట.. సీఎం చంద్రబాబు సందర్భంగా పీ4 కార్యక్ర మంలో కలెక్టరు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో చర్మకారుడు సనమంద్ర పోసిబాబు కుటుంబాన్ని దత్తత తీసు కున్న సంగతి విదితమే.ఈ మేరకు బుధవారం ఆమె పోసిబాబు నివాసానికి వెళ్లి మాట్లాడారు.. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

నేనున్నానంటూ ధైర్యం చెప్పారు. నివాస నిర్మాణం, ఉపాధి అవకాశం కోసం సహాయాన్ని అందించేందుకు అధికారులను ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. గృహ నిర్మాణ పనులు ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేసి అందచే యా లని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ములపర్తి సుజాత గృహ పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ ఎస్.భాస్కరరెడ్డి, డీఈ టి.శేఖర్ బాబు,తహశీల్దార్ లక్ష్మీలావణ్య, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి, ఆర్ఐ రామకృష్ణ అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి పాలకులు ఏపీకి
# రాజధాని,పోలవరం లేకుండా చేశారు

- ముఖ్యమంత్రి చంద్రబాబే రాష్ట్రానికి సంపద సృష్టికర్త
- ఏపీనీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు
- మరో 20 ఏళ్లు బాబే సీఎంగా ఉంటే స్వర్ణాంధ్ర సాధ్యం
- త్వరలో రైతుల ఖాతాకు అన్నదాత సుఖీభవ డబ్బులు







**అనంతపురం జూలై 24 నవభూమి** గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి మండలం బొంతలపల్లి పంచాయతీలోనీ ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వెల్లడించారు. బొంతలపల్లి పంచాయతీ విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని ,పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీల్లో తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15 వేలు ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా 3వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన చేసిన రాష్ట్రం దేశంలో ఒకే ఒక్క ఆంధ్రప్రదేశ్ కే దక్కుతుందని తెలిపారు. అప్పుల రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి కర్తగా అండగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సమర్థవంతమైన సుపరిపాలనను చంద్రబాబు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీల్లో ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు. అంతే కాకుండా త్వరలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20వేలు పంట పెట్టుబడి సాయం కింద తొలి విడతగా రూ.7000 రూపాయలు రైతు ఖాతాలో అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. మరో 20 ఏళ్లు రాష్ట్రంలో చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి సామర్థ్యాలు ముఖ్యమంత్రులు ఉన్నాయన్నారు. సంక్షేమం,అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు తెలియజేసి అందులో మంచి,చెడు లను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. 2019 నుంచి 2004 కొనసాగిన వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక చీకటి పాలన సాగిందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు 2 రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే నా ఆశయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతోందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ కన్వీనర్ పెదబల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ , మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, బొమ్మయ్య, వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప, సర్పంచ్ శ్రీనివాసులు , కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పది కుటుంబాలను
# దత్తత తీసుకున్న కలెక్టర్



కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** మీకు మార్గదర్శిగా ఉంటా, మీ పిల్లలను బాగా చదివించే బాధ్యత నాది,ఒక ఇంజనీర్,డాక్టర్,రాజకీయ నాయకుడుని చేయాలనే లక్ష్యంతో ఈ పది కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటించారు.పి4 విధానంలో చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం,బలుసులపాలెం,కుంబాలవారిపాలెం,ఆరంబాక గ్రామాలలోని అత్యంత నిరుపేదల్కెన పది గిరిజన యానాది బంగారు కుటుంబాలను కలెక్టర్ దత్తత తీసుకున్నారు.పి4 బంగారు కుటుంబాలతో చెరుకుపల్లిలోని ఎండిఓ కార్యాలయం వద్ద గురువారం గ్రామ సభ నిర్వహించారు.వారి కుటుంబ జీవనం,ఆర్థిక స్థితిగతులపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఎలుకలు పట్టడం,పాచి పని,పొలాలలో ఎరువులు చల్లడం వంటి చిన్న చిన్న పనులతో కుటుంబానికి నెలకు కనీసం రూ.10 వేలు కూడా ఆదాయం రావడం లేదని బంగారు కుటుంబాల వారు కష్టాలను చెప్పుకోవడంతో కలెక్టర్ చలించిపోయారు.ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు జారీ చేస్తామన్నారు.ఆ కుటుంబాలకు బ్యాంకు ఖాతాలు లేకపోవడంతో తక్షణమే బ్యాంకు ఖాతాలు ఇప్పిస్తామన్నారు.వారి జీవనశ్కెలని తెలుసుకున్న కలెక్టర్ ఒక్కొక్క కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.65 వేల వరకు ఆర్థిక సహాయం చేస్తామన్నారు.ఆరు కుటుంబాలకు ఇల్లు మంజూరు,మిగిలిన వారికి ఇంటి స్థలం, ముగ్గురికి ఆటోలు,ల్కెసెన్సులు, ఒకరికి బడ్డీకొట్టు, మిగిలిన వారికి ఉపాధి హామీ పథకం కింద పని కల్పిస్తామన్నారు.ఇద్దరు ఆడపిల్లలు ఉన్న పోలమ్మ కుటుంబానికి వాత్సల్య పథకం వర్తింప చేస్తామన్నారు.ఉప్పు దుర్గ కుమార్తెకు సైకిల్, ఏడుకొండలు కుటుంబానికి మెడికల్ పింఛన్ కొరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు.మీ కుటుంబాల అవసరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వాట్సాప్ గ్రూపులో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.మీకు అండగా ఉంటాను,మీ కుటుంబాలలో ఇంజినీర్,డాక్టర్,రాజకీయ నాయకుడు రావాలి, మీ పిల్లలు ఎంతవరకు చదువుకుంటే అంతవరకు మీకు ప్రోత్సాహం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.బంగారు కుటుంబాలకు చేయూతనందిం చడానికి కలెక్టర్ ముందుకు రావడంపై గ్రామ సభకు హాజరైన అధికారులు, ప్రజలు హర్షధ్వానాలతో అభినందనలు తెలిపారు.సమాజంలో అత్యంత నిరుపేదలుగా ఉన్న బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి చేయూతనందిస్తామని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతమైన ఆలోచనలతో పి4 విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు.సమాజంలో ఆర్థికంగా అత్యంత వెనుకబడిన వారు,అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసామన్నారు.జిల్లాలో 62 వేల బంగారు కుటుంబాలను గుర్తించగా, నీడ్ బేస్డ్ సర్వే ద్వారా అనర్హులను తొలగించామన్నారు.ప్రస్తుతం 58 వేల బంగారు కుటుంబాలు బాపట్ల జిల్లాలో ఉన్నాయన్నారు.వారికి సహాయం చేయడానికి నాలుగు వేల మంది మార్గదర్శులు ముందుకు వచ్చారన్నారు.బంగారు కుటుంబాలను ఆగస్టు 15వ తేదీ లోగా వారికి అనుసంధానిస్తున్నా మన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చాలా బాగుందన్నారు.అదే స్ఫూర్తితో చెరుకుపల్లి మండలం మారుమూల ప్రాంతాలలోని అత్యంత నిరుపేదల్కెన 10 యానాది కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు వివరించారు.ఆ కుటుంబాలకు ఎలాగైనా సహాయం అందించే లక్ష్యంతో ఒక వాట్సాప్ గ్రూపులో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.జాగా లేని వారికి ఇంటి స్థలం,గూడు లేని వారికి పక్కా గృహం నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే నగదు,నా వంతు సాయంగా కలిపి రూ.నాలుగు లక్షలు ఇస్తామన్నారు.మెరుగైన వైద్యం,ఉపాధి హామీ పథకం కింద పని దినాలు, జోవనోపాధికి యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు.వారి పిల్లల చదువులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి,సిపిఓ షాలేమ్ రాజు,డిఆర్డిఎ పిడి శ్రీనివాసరావు, స్థానిక తహసిల్దార్,ఎంపీడీవో,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చించినాడ బ్రిడ్జి పనులు వల్ల రాకపోకల నియంత్రణ:కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం,జూలై 24.( నవభూమి ప్రతినిధి:)** పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం చించినాడ గ్రామం , మల్కిపురం మండలం దిండి గ్రామం, డాక్టర్, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మధ్యలో నేషనల్ హైవే-216 పాత నం. 214 పై 1995 సం లో నుండి 2001 సంవత్సరం నుండి ఆర్ అండ్ బి స్పెషల్ డివిజన్, భీమవరం, వారి ద్వారా నిర్మించబడిన చించి నాడ వంతెన ( బ్రిడ్జ్)ప్రస్తుతం మరమ్మతులు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు.. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రోడ్డు రవాణా, ఆర్ అండ్ బి ఆర్టీ సీ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు అనంతరం చించినాడ వంతెన పై రాకపోకలు నిలుపుదల చేస్తూ రావులపాలెం మీదు గా రాకపోకలు సాగించాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారు చించినాడ వంతెనపై అత్యవసర మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయించా రన్నారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకు, ఈ వంతెనపై గరిష్ఠంగా గంటకు 30 కిలోమీటర్ల వేగంతో కేవలం లైట్ మోటార్ వెహికల్స్ ప్రయాణించడా నికి మాత్రమే అనుమతి ఇవ్వబడిందనీ మిగతా అన్ని రకాల వాహనాల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడమైనదన్నారు.హెవీ మోటార్ వెహికల్స్ కోసం కత్తిపూడి నుంచి నర్సాపురం., భీమవరం వైపు ప్రయాణించే వారు కత్తిపూడి- జగ్గంపేట రాజమహేంద్రవరం పాలకొల్లు నర్సాపురం , భీమవరం వెళ్లాలని సూచిం చారు కాకినాడ నుంచి నర్సాపురం, భీమవరం వైపు వెళ్లేవారు రావు లపాలెం సిద్ధాంతం మీదుగా వెళ్లాలని కాకినాడ,రామచంద్రాపురం మండపేట నుండి వెళ్లేవారు రావులపాలెం సిద్ధాంతం మీదుగా పాలకొల్లు నర్సాపురం , భీమవరం చేరుకోవాల న్నారు.అమలాపురం నుంచి నర్సాపురం , భీమవరం వైపు వెళ్లేవారు అమలా పురం - కొత్తపేట, రావుల పాలెం సిద్ధాంతం మీదుగా పాలకొల్లు నరసాపురం భీమవరం చేరుకోవాల న్నారు తాటిపాక,రాజోలు నుంచి నర్సాపురం, భీమవరం వైపు వెళ్లేవారు తాటిపాక పి.గన్నవరం ఈతకోట సిద్ధాంతం మీదుగా పాలకొల్లు నరసాపురం భీమవరం చేరుకోవాల న్నారు.యానాం నుండి బయ లుదేరే వారు ద్రాక్షారామ రావులపాలెం, సిద్ధాంతం మీదుగా పాలకొల్లు, నరసాపురం భీమవరం చేరుకోవాలన్నారు.నరసాపురం నుంచి రాజోలు వైపు వెళ్లేవారు భీమవరం పాలకొల్లు సిద్ధాంతం రావులపాలెం మీదుగా రాజోలు చేరుకోవాలన్నారు నరసాపురం నుండి రాజోలు బయలుదేరే వారు దిగమర్రు పాలకొల్లు సిద్ధాంతం రావులపాలెం మీదుగా రాజోలు చేరుకోవాలన్నారు ప్రజల సౌకర్యార్థం, రవాణా భద్రతను దృష్టిలో ఉంచు కొని ఈ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు. ఆర్టీసీ ఆర్ఎం రాఘవ శ్రీనివాసు, జాతీయ రహదారులు ప్రాజెక్ట్ డైరెక్టర్ సాయి శ్రీనివాసు ,జాతీయ రహ దారులు ఏఈ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయం వైపు రైతులను నడిపించే బాధ్యత మన అందరిదీ

**కాశినాయన జులై 24 (నవభూమి)** పకృతి వ్యవసాయ విధానంతో అధిక లాభాలు పొందవచ్చానని రైతులందరికీ ఆ దిశగా స్థానిక రైతు సేవ కేంద్రంలోని పని చేస్తున్న రైతు సేవ కేంద్ర సాహాయకులు రైతులకు ఆ దిశగా ఆలోచించవలసిన బాధ్యత స్థానిక రైతు సేవ కేంద్రంలోని సహాయకులు దే అని పోరుమామిళ్ళ వ్యవసాయ సహాయ సంచాలకులు ఏమ్ , మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పోరుమామిళ్ళ పట్టణంలో ఉన్న వ్యవసాయ డివిజన్ కేంద్రం లో పోరుమామిళ్ళ వ్యవసాయ శాఖ పరిధిలోని ఐదు మండలాల్లో పని చేస్తున్న రైతు సేవా కేంద్ర సహాయకులకు మూడు రోజులు పాటు , పకృతి వ్యవసాయ పద్ధతులు గురించి అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వల్ల రైతులకు పెట్టుబడి గణనీయంగా తగ్గుతుందని, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు సమాజానికి అందించవచ్చు అని తెలిపారు. పకృతి వ్యవసాయంపై రైతుల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాల్సిన అవసరం స్థానిక రైతు సేవ కేంద్రం సహాయకులుకు ఏంతైన అవసరం ఉందన్నారు. రసాయనాలు వాడటం వల్ల పంట ఉత్పత్తులకు విషపూరితంగా మారుతున్నాయని తెలిపారు. వాటి వల్ల ప్రజల్లో మధుమేహం , క్యాన్సర్ , గుండె జబ్బులు మోపు పెరుగుతుందన్నారు. సహజ పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేకు రుస్తాయని సూచించారు. రసాయనాలు వినియోగించే ఏ వ్యవసాయ విధానమైన ఆరోగ్యానికి చేటు చేసేదేనని ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులకు పకృతి వ్యవసాయం ఒకటే మార్గమని పేర్కొన్నారు.బీజామృతం ఎంతో మేలు : భవిష్యత్తు తరాల వారు రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే పకృతి వ్యవసాయమే పరిష్కార మార్గమని పోరుమామిళ్ల ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పకృతి వ్యవసాయం, ఆవశ్యకత వ్యవసాయ విధి విధానాలు, గోమాత విశిష్ట గురించి వివరించారు. రసాయనాలు విరివిరిగా వాడటంతో భూసారం క్షీణించడం . . పంటలు దిగుబడి తగ్గిపోవడం రైతు నష్టాలు పాలై దిగులు చెందడం కనిపిస్తుంది. ఇది వినియోగదారుల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతునాధన్నారు. చీడపీడల నుంచి తమ పంటను కాపాడుకునే విధానం పై ప్రకృతి వ్యవసాయ సేద్యం నుంచి తమ పంటను కాపాడుకునే విధాంగా రైతులను ప్రకృతి సేద్యం వైపు మళ్లించే ప్రయత్నం కృషి చేయాల్సిన ఆవశ్యకత స్థానిక రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులకు బాధ్యత అన్నారు. పకృతి వ్యవసాయంలో విత్తనాలు ఎంపిక ఎంతో ముఖ్యమైన ప్రక్రియ దేశవాళి విత్తనాలను సేకరించి వాటిని శుద్ధి చేసి విత్తుకున్నప్పుడే బాగుంటుందని తెలిపారు. తెగుళ్ల బెడద నుంచి పంటలను రక్షించుకునేందుకు సేద్య సమయంలో బీజమృతం శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించాలని , అలాగే భూమి నుంచి సంక్రమించే తెగులను నిరోధించడానికి ఇది ఉపయోగపడుతుందని ఆవు మూత్రం , పేడ , పొడి సున్నం, పొలం గట్టుమీద మట్టి, తో బీజామృతాన్ని తయారు చేస్తారు. విత్తనాలను ప్లాస్టిక్ కాగితంపై పోసి తగినంత బీజామృతం పోసి కలపాలి. విత్తనాలు బీజామృతం బాగా పట్టిన తర్వాతే కొద్దిసేపు నీడన ఆరబెట్టుకొని విత్తుకోవచ్చు .నారు మొక్కలను కూడా బీజామృతంలో ముంచి నాటుకోవచ్చు అన్నారు .

